


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

### ఓర్చుకొనకపోవటానికి కారణాలు

**మూలవాక్యము: మత్తయి 18:26** కాబట్టి ఆ దాసుడు అతని యెదుట సాగిలపడి మ్రొక్కి- నాయెడల ఓర్చుకొనుము,నీకు అంతయు చెల్లింతునని చెప్పగా.

**ఉపమాన వివరణ:** పదివేల తలాంతులు (దాదాపు 36 లక్షలు) అచ్చియున్న దాసుడు వాని అప్పు చెల్లించుటకు వాని యొద్దఏమియు లేనప్పుడు అప్పు చెల్లించుటకు తగినంత సమయము కావలెనని అప్పు ఇచ్చిన యజమానుని వేడుకొని నప్పుడు యజమానుడు కనికరపడి. అప్పు అంతటిని మాఫీ చేయడం జరిగింది. అయితే ఆ దాసుడు తనకు వంద దేనార ములు (కేవలం 50రూ) అచ్చియున్న తన తోడి దాసుని అప్పు చెల్లించమని ఒత్తిడి చేసాడు. ఈతోడి దాసుడు అప్పు చెల్లించుటకు కొంత సమయము ఇవ్వాలని, అంతవరకు కొంత ఓర్చుకొనమని వేడుకొన్నాడు గాని 36లక్షల అప్పు క్షమించబడిన దాసుడు కేవలము 50రూల అప్పు విషయములో ఓర్చుకొనలేకపోయాడు.

**ప్రారంభపలుకులు:** ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును అని ప్రసంగి 10:4 లో వ్రాయబడియున్నది. యేసుక్రీస్తు వారిని ద్రోహముతో అప్పగించారు. అంటే అక్కడ ఓర్పు లేదనే అర్ధం. ఓర్పు లేదు అంటే అసూయ, కక్ష, క్రోధము ఉందనే అర్థం.

**శాస్త్రులు, పరిసయ్యులు యేసుక్రీస్తు మాటలు ఎందుకు ఓర్చుకోలేకపోయారు.**

**1.హృదయములోని దురాలోచనలు:**

**మత్తయి : 9:3-4** ఇదిగో శాస్త్రులలో కొందరు- ఇతడు దేవదూషణ చేయుచున్నాడని తమలోతాము అనుకొనగా।

యేసు వారి తలంపులు గ్రహించి- మీరెందుకు మీ హృదయములలో దురాలోచనలు చేయుచున్నారు?

**మత్తయి 15:18** నోటనుండి బయటికి వచ్చునవి హృదయములో నుండి వచ్చును; ఇవే మనుష్యుని అపవిత్రపరచునవని మీరు గ్రహింపరా?

**2. మోషే పీఠమందు కూర్చుండు వారు:**

**మత్తయి 23:2 మోషే పీఠమందు కూర్చుండు వారు.**

**మత్తయి 23:3 వారు చెప్పుదురే గాని చేయరు.**

**మత్తయి 23:4 మోయ శక్యము కాని భారమైన బరువులు మనుష్యుల భుజముపైన పెట్టుదురు.**

**మత్తయి 23:5 మనుష్యులకు కనబడునిమిత్తము తమ పనులన్నియు చేయుదురు.**

**మత్తయి 23:6 విందులలో అగ్రస్థానములను కోరువారు.**

**మత్తయి 23:7 సంతవీధులలో వందనములు కోరువారు.**

**మత్తయి 23:8 బోధకులు అని పిలుపించుకునేవారు.**

**3. మతపిచ్చి కలిగిన వారు**

**మత్తయి 23: 13-15** అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు మనుష్యులయెదుట పరలోకరాజ్యమును మూయుదురు; మీరందులో ప్రవేశింపరు, ప్రవేశించువారిని ప్రవేశింపనియ్యరు. అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు; అతడు కలిసినప్పుడు అతని మీకంటే రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు.

**4. మ్రింగే వారు:**

**మత్తయి 23:24** అంధులైన మార్గదర్శకులారా, దోమలేకుండునట్లు వడియగట్టి ఒంటెను మ్రింగువారు మీరే.

**మార్కు 12:40** విధవరాండ్ర యిండ్లు దిగమ్రింగుచు, మాయవేషముగా దీర్ఘ ప్రార్థనలు చేయుదురు. వీరు మరి విశేషముగా శిక్ష పొందుదురనెను.

**5.వెలుపటి శుద్ధి:**

**మత్తయి 23:25** అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు గిన్నెయు పళ్లెమును వెలుపట శుద్ధి చేయుదురు గాని అవి లోపల దోపుతోను అజితేంద్రియత్వముతోను నిండియున్నవి.

**6.అక్రమము, వేషధారణలతో నిండియుండుట**

**మత్తయి 23:28** ఆలాగే మీరు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగపడుచున్నారు గాని, లోపల వేషధారణతోను అక్రమముతోను నిండియున్నారు.

**7.హంతకులు:**

**మత్తయి 23:34** అందుచేత ఇదిగో నేను మీయొద్దకు ప్రవక్తలను జ్ఞానులను శాస్త్రులను పంపుచున్నాను; మీరు వారిలో కొందరిని చంపి సిలువ వేయుదురు, కొందరిని మీ సమాజమందిరములలో కొరడాలతో కొట్టి, పట్టణమునుండి పట్టణమునకు తరుముదురు.

**8. వేగు చూడటం:**

**లూకా 20:20** వారాయనను కనిపెట్టుచు, అధిపతి వశమునకును అధికారమునకును ఆయనను అప్పగించుటకై ఆయన మాటలయందు తప్పు పట్టవలెనని, తాము నీతిమంతులని అనిపించుకొను వేగుల వారిని ఆయనయొద్దకు పంపిరి.

**9.వెలివేసే వారు:**

**యోహాను 9:35** పరిసయ్యులు వానిని వెలివేసిరని యేసు విని వానిని కనుగొని– నీవు దేవుని కుమారుని యందు విశ్వాసముంచుచున్నావా అని అడిగెను.

**10.రాళ్లతో కొట్టేవారు:**

**యోహాను 10:31,32** యూదులు ఆయనను కొట్టవలెనని మరల రాళ్ళు చేత పట్టుకొనగా। యేసు– తండ్రి యొద్దనుండి అనేకమైన మంచి క్రియలను మీకు చూపితిని; వాటిలో ఏ క్రియ నిమిత్తము నన్ను రాళ్ళతో కొట్టుదురని వారినడిగెను.

**11.పట్టుకునేవారు:**

**యోహాను 10:39** వారు మరల ఆయనను పట్టుకొన చూచిరి గాని ఆయన వారి చేతినుండి తప్పించుకొనిపోయెను.

**12.చంపేవారు:**

**యోహాను 12:10-11** అతనినిబట్టి యూదులలో అనేకులు తమవారిని విడిచి యేసునందు విశ్వాసముంచిరి గనుక ప్రధానయాజకులు లాజరును కూడా చంప నాలోచనచేసిరి.

**13.ఆగ్రహముతో నిండుకొని యున్నవారు:**

**లూకా 4:28-30** సమాజమందిరములో ఉన్నవారందరు ఆ మాటలు విని। ఆగ్రహముతో నిండుకొని, లేచి ఆయనను పట్టణములోనుండి వెళ్లగొట్టి, ఆయనను తలక్రిందుగా పడద్రోయవలెనని తమ పట్టణము కట్టబడిన కొండ పేటు వరకు ఆయనను తీసుకొని పోయిరి। అయితే ఆయన వారి మధ్యనుండి దాటి తన మార్గమున వెళ్లిపోయెను.

**ముగింపు:**

శాస్త్రులు, పరిసయ్యులు యేసు ప్రభువుల వారిని రాళ్ళు రువ్వి చంపటానికి, కొండపేటుపైనుండి త్రోసిచంపటానికి చేసిన ప్రయత్నాలు ఫలించని కారణంగా ఆయనపైన దైవద్రోహము, రాజద్రోహము, దేశద్రోహము ముద్ర వేసి సిలువ వేయుమని కేకలు వేసి కేకలచేత గెలిచారు. కారణం ప్రభువు చేసిన సద్విమర్శలను సరిచేసుకోక పోగా కక్ష పెంచుకున్నారు. వారి పైన ఆయనకు ఏ ద్వేషము లేదు. ఒకటి చెబుతూ మరొకటి చేస్తున్నారనే ఆయన గద్దించారు. దేవుని కుమారునిగా ఆయన బాధ్యత. దేవుని లెక్కచేయని వారు ఆయన కుమారుని ఎందుకు గౌరవిస్తారు.

**మార్కు 12:1-9** లోయేసుక్రీస్తు చెప్పిన ఉపమాన సారాంశము ఇదే. దేవుడు మనలను క్షమించారు లేదంటే ఘోరమైన పాపశాపాలను భరించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు మన సహోదరులను మనమెందుకు క్షమించటం లేదు. ఓర్చుకోవటం లేదు ఓర్చుకోకుండా గొప్ప ద్రోహకార్యాలు జరగటానికి ఆస్కారమిస్తున్నాము. జాగ్రత్త ఆయన లెక్కలు చూచే దేవుడు. నీకొలత నీకే తిరిగి వస్తుంది.